తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి    వికారాబాద్

శుక్రవారం

24 అక్టోబర్ 2025






# ధర్మాసుపత్రిలో 'ధర్మం' వధ..!!

## బాధితుల పట్ల బాధ్యత లేని వైద్యులు

- ఎమర్జెన్సీ అని వెళ్తే సమస్యే లేదు.. వెళ్లిపొమ్మన్నారు
- షాద్‌నగర్ సర్కారు ఆసుపత్రిలో దారుణం
- అత్యవసర సమయంలో సర్జరీచేసి ప్రాణాలు కాపాడిన ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్లు
- ఉన్నతాధికారులకు బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు

*వైద్యో నారాయణ హరి అంటారు.. అంటే వైద్యుడు దేవుడితో సమానం. కానీ ఇక్కడ మాత్రం ఈ ప్రభుత్వాసుపత్రి వైద్యులు ఆ పదాలకు రివర్స్‌గా పనిచేస్తున్నారు. అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడాల్సిన వైద్యులు సెల్ ఫోన్‌కు ప్రాధాన్యతనిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు స్పష్టంగా కనిపిస్తుంది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణానికి చెందిన లావణ్య అనే మహిళ ఆర్టీసీ బస్సు దిగుతున్న క్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యం, ఓవర్ స్పీడ్ వల్ల కింద పడడంతో తలకు గాయాలయ్యాయి.*

**షాద్‌నగర్, అక్టోబర్ 23 (జనంసాక్షి) :**

మెయిన్‌లో..

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్‌లో జాజాల తనిష్క్ యాదవ్‌కు రజత పతకం

**రాజేంద్రనగర్,అక్టోబర్23(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం 69వ ఎస్.జి.ఎఫ్ అండర్-19 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో శంషాబాద్‌కు చెందిన జాజాల తనిష్క్ యాదవ్ 74 కిలోల విభాగంలో రెండవ స్థానం లో సిల్వర్ మెడల్ సాధించాడు. గొల్లకిటికీ, చార్మినార్ దగ్గర జై భవాని వ్యాయామశాలలో అర్జున్ యాదవ్ పైల్వాన్ వద్ద శిక్షణ పొందుతున్న తనిష్క్, శ్రీ సక్సెస్ జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. తనిష్క్ 2024లో 70 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి, ఉత్తరప్రదేశ్‌లో జరిగిన నేషనల్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాడు. ఈ ఏడాది రాష్ట్రస్థాయి పోటీల్లో 74 కేజీ విభాగంలో మరోసారి రజత పతకం సాధించి ప్రతిభ చాటాడు.చెన్నైలో జరగబోయే నేషనల్ గేమ్స్‌లో పాల్గొనే అవకాశం కోసం రాష్ట్ర ప్రభుత్వ సహాయం లభిస్తే గోల్డ్ సాధించడమే లక్ష్యమని తనిష్క్ తెలిపాడు.ఈ పోటీల్లో కట్ట శీను, మౌనిక, సంజన, అభిమన్యు యాదవ్, కమల్ బాయ్, సమద్ భాయ్, మోతి బాయ్, రూపేష్, సాయి దీప్, జాజాల రుద్రకుమార్ తదితర మల్లయోధులు పాల్గొన్నారు.





# ఇద్దరు విద్యుత్ వైర్ల దొంగల అరెస్ట్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** వ్యసనాలకు అలవాటు పడి వాటికి అవసరమైన డబ్బు కోసం సులువైన మార్గంలో సంపాదించడానికి దొంగతనాన్ని ప్రవృత్తిగా మార్చుకున్న ఇద్దరు క్యాబ్ డ్రైవర్లను మియాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగిందని మాదాపూర్ డిసిపి రితిరాజ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పలు విషయాలను వెల్లడించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన కంచర్ల దిలీప్ కుమార్(35), నిశాల్ కరేల్కర్(28) వృత్తిరీత్యా క్యాబ్ డ్రైవర్లు. కాగా ఈనెల 18వ తేదీన మియాపూర్ పరిధి నాగార్జున ఎంక్లేవ్ సమీపంలోని నూతన ఇంటి నిర్మాణం వద్ద విద్యుత్ వైర్ల బండి చోరీకి గురైనట్లు మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు అందడంతో దర్యాప్తును ముమ్మరం చేసిన అధికారులు తగిన ఆధారాలను సేకరించి నిందితులు ఇద్దరినీ అదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరిని విచారించగా మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 విద్యుత్ వైర్ల దొంగతనాలు, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించడం జరిగిందని డిసిపి వివరించారు. వీరు చోరీలకు పాల్పడే క్రమంలో ఆవాసాలకు దూరంగా ఉండి నూతన నిర్మాణాలకు నోచుకుంటున్న ఇళ్లపై రెక్కి నిర్వహించి ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలను పగలగొట్టడం, ఆరుబయట ఏమరుపాటుగా ఉన్న విద్యుత్ వైర్లను దొంగిలించడం చేస్తుంటారని తెలిపారు. కంచర్ల దిలీప్ కుమార్, నిశాల్ కరేల్కర్ లలో అదుపులోకి తీసుకున్న క్రమంలో వారి వద్ద నుండి మారుతి స్విఫ్ట్ కార్, బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్, 81 ఫినోలెక్స్ ఎలక్ట్రికల్ వైర్బండిల్స్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మీడియా సమావేశంలో మాదాపూర్ అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి, మియాపూర్ ఏసిపి వై శ్రీనివాస్ కుమార్, మియాపూర్ ఎస్హెచ్ఓ శివ ప్రసాద్, డిఐ రమేష్ నాయుడు, ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం

**రాజేంద్రనగర్,అక్టోబర్23(జనం సాక్షి):** నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని షేక్పేట్ డివిజన్ 25 బూత్‌లో గుట్టమీద నరేందర్‌ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థిమాగంటి సునీత గోపినాథ్ విజయాన్ని కాంక్షిస్తూ గెలుపు కోసం విస్తృత ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో అరీఫ్ తదితరులు ఇంటింటికి తిరుగుతూ పార్టీ అభ్యర్థికి మద్దతు కోరుతూ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంతో విద్యార్థినికి తీరని అన్యాయం

- మెగా శ్రీ సాయి ప్రైవేటు పాఠశాలపై చర్యలేవి..?
- విద్యార్థినికి జరిగిన ప్రమాదంపై స్పందించని ప్రైవేటు పాఠశాల యాజమాన్యం..
- సహాయం కోసం ఎదురుచూస్తున్న విద్యార్థిని కుటుంబం



**తలకొండపల్లి అక్టోబర్ 23 (జనంసాక్షి):** మండల పరిధిలోని మాదాయ పల్లి గ్రామానికి చెందిన మదిగట్ల పద్మ గోవర్ధన్ దంపతుల కూతురు ప్రసన్న సమీప గ్రామమైన వెల్జాల్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నది.మాదాయిపల్లి గ్రామం నుండి వెల్జల్ గ్రామానికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మాదాయిపల్లి నుండి ఎలాంటి వాహన సౌకర్యం లేనందున గ్రామం నుండి వెల్జాల్ పాఠశాలకు సమయానికి తీసుకువెళ్లి తిరిగి ఇంటికి తీసుకురావడానికి బొలెరో వాహనాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఒప్పందం చేసుకున్నారు.గత 3సంవత్సరాల నుండి ఇదే వాహనంలో ప్రయాణం చేస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు.ఇది ఇలా ఉండగా..ఇ నెల 16న సాయంత్రం వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మాదాయిపల్లి విద్యార్థులు పాఠశాల ముగిసిన పిదప ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో బొలెరో వాహనంలో వెళ్తున్నారు.ఈ క్రమంలో వెల్జాల్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాల మెగా శ్రీ సాయి విద్యాలయానికి సంబంధించిన బస్సు అతివేగంతో వచ్చి బొలెరో వాహనాన్ని వెనకాల నుండి ఢీకొట్టడంతో వాహనంలో ఉన్న మద్దిగట్ల ప్రసన్న,గౌతమి,లకు చెయ్యి విరిగినట్లు తోటి విద్యార్థులు కుటుంబ సభ్యులకు తెలిపారు.ఇలాంటి సంఘటన జరిగిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం,ఉన్నత అధికారులు స్పందించకపోవడంతో తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.న్యాయం చేయాలంటూ మంగళవారం వెల్జాల్ నుండి మిర్చిలు వెళ్లే ప్రధాన రహదారిపై విద్యార్థుల తల్లిదండ్రులు బైటాయించి ధర్నా కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు.తమ ఆర్తనాదాలు ఈ ప్రైవేటు యాజమాన్యంకు,అధికారులకు ఎందుకు పట్టింపు లేదని రోదిస్తున్నారు.



## మెగా శ్రీ సాయి ప్రైవేటు పాఠశాల సీజ్

**మండల విద్యాధికారి చాంప్లా నాయక్**

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదాయ పల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు చదువుకుంటున్నా రు.పాఠశాల ముగిసిన పిదప గ్రామానికి వెళ్లే క్రమంలో బొలెరో వాహనంలో వెళ్తున్న సమయంలో ప్రైవేటు పాఠశాల బస్సు వెనుక నుండి విద్యార్థులు వెళుతున్న వాహనాన్ని ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రసన్న,గౌతమీ,లకు చేతులు విరిగాయి.ప్రసన్న,కు చేతి పూర్తిగా విరగడంతో కుటుంబ సభ్యులు హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.విద్యార్థికి తగిన చికిత్స,సరైనన్యాయం చెయ్యకపోవడం పట్ల పై అధికారుల సూచన మేరకు గురువారం మెగా శ్రీ సాయి ప్రైవేటు పాఠశాలను సీజ్ చేసినట్లు మండల విద్యాధికారి చాంప్లా నాయక్ తెలిపారు.ఈ పాఠశాలలో చదువుతున్న సుమారు 100 మంది విద్యార్థులందరూ ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండడానికి సమీపంలోని వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని సూచించారు.

## అండర్-19 టీ-20 టోర్నీకి విద్యార్థిని ప్రతీక ఎంపిక



**హబ్సిగూడ అక్టోబర్ 23 (జనంసాక్షి):** రామంతాపూర్ స్ఫూర్తి మహిళా డి గ్రీ కళాశాల డిగ్రీ విద్యార్థిని ప్రతీక(17) అండర్ 19 మహిళా టీ-20 క్రికె ట్ పోటీలకు ఎంపికైంది. అక్టోబరు 26 నుంచి వచ్చే నెల 2 వరకు ముం బయిలో జరగనున్న బీసీసీఐ టోర్నమెంట్లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సిఏ) తరపున ఆడనుంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, క్రికెట్ కోచ్ మహేష్ ప్రతికను అభినందించారు.

## శంషాబాద్‌లో మైనర్ బాలికపై లైంగిక దాడి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, అక్టోబర్ 18న బాధితురాలి తల్లిదండ్రులు కూలీ పనికి వెళ్లగా, ఆమె కుమార్తె ఇంట్లో ఒంటరిగా ఉండింది. అదే సమయంలో మద్దూర్ గ్రామం, షాబాద్ మండలం కి చెందిన నవీన్ వరుస కు బంధువు ఇంటికి వచ్చి నీరు అడిగి, బాధితురాలిపై అసభ్యంగా ప్రవర్తించి బలవంతం చేశాడు. బాలిక తెరుకొని పెద్ద గా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి నవీన్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. అంతలోనే వారి నుంచి తప్పించుకొని నవీన్ బైక్‌పై పారిపోయాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు పొక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## అస్రాని మరణం బాలీవుడ్ కు తీరని లోటు

### ఆఫ్జల్ ఖాన్




**శామీర్ పేట్ (జనంసాక్షి):** బాలీవుడ్ ప్రఖ్యాత హాస్య నటుడు అస్రాని అకాల మరణం పట్ల సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ దిగ్భ్రాంతికి లోనయ్యారు. శామీర్ పేట్ లో అఫ్జల్ ఖాన్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు.. ఆయన మరణం హిందీ చిత్ర పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపు తున్నానని తెలిపారు. కుటుంబానికి దేవుడు ధైర్యం ప్రసాదించాలని అఫ్జల్ ఖాన్ అభి లాషించారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు ఉపాధ్యాయులు పి నర్సింహా రెడ్డి, అఖిల్,వినయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్‌పేట కాంగ్రెస్ నాయకుల ఘన స్వాగతం

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మోమిన్ పేట అక్టోబర్ 23 (జనంసాక్షి) :** విదేశీ పర్యటన దిగ్విజయంగా ముగించుకుని తిరిగి తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను గురువారం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో మోమిన్ పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోసిగి సురేందర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సిరాజుద్దీన్ డిసిసి కార్యదర్శి మా న్నయ్య పులిగారి బాబు మైనార్టీ నాయకులు హే రాజ్ బాల్ రెడ్డి నర్సింలు వేమా రెడ్డి మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### మోత్కుపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాంచందర్ (రత్నం)

**మొయినాబాద్ అక్టోబర్ 23 (జనంసాక్షి):** ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఆర్థికంగా ఆరోగ్యం పట్ల ఎంతో కృషి జరుగుతుందని మోత్కుపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాంచందర్ (రత్నం) పేర్కొన్నారు. గురువారం మొయినాబాద్ మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నగరంలోని ఏఐజి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐజి హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరంలో లివర్, రక్త పీడనం, షుగర్, బీపీ, ఇతర జనరల్ చెకప్ లతో పాటు ఫైబ్రో స్కానింగ్ పరీక్షలు ఉచితంగా చేసి రోగులకు కావాల్సిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాంచందర్ (రత్నం) మాట్లాడుతూ.. మోత్కుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం గ్రామంలోని ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహించామని ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏవైనా సాధించవచ్చునని తెలిపారు. హాస్పిటల్ ద్వారా వైద్యులు దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఆనంద్ కులకర్ణిలు పాల్గొని రోగులను అన్ని విధాలుగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడంతో వారిని అభినందించారు. గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి విశేష స్పందన రావడంతో ఆసుపత్రి వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. రోగులకు కావాల్సిన మందులు ఇవ్వడం ద్వారా గ్రామస్తులు హాస్పిటల్ వైద్యులను హాస్పిటల్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ, బీ లజేపీ మొయినాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బొర్రా శేఖర్, కార్తీక్, ప్రశాంత్, శ్రీకాంత్, చంద్రయ్య, కీర్తి, గ్రామ యువకులు, ఆశ వర్కర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# లింకు రోడ్లతో గ్రామాలకు ఎంతో అనుబంధం

- తోల్కట్ట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్
- లక్ష రూపాయలతో రోడ్డుకు మరమ్మతులు

**మొయినాబాద్ అక్టోబర్ 23 (జనంసాక్షి):** లింకు రోడ్లతో గ్రామాలకు అనుసంధానంగా అదేవిధంగా రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుందని తోల్కట్ట మాజీ సర్పంచ్ కె.శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తోల్కట్ట గ్రామంలో గ్రామస్తులతో కలిసి తాజా మాజీ సర్పంచ్ కనకమామిడి శ్రీనివాస్ ముదిరాజ్ తోల్కట్ట గ్రామం నుంచి మల్కాపూర్ నక్షదారి వాగు ఉండడం వల్ల రైతులు పోవడానికి ఇబ్బందిగా ఉండటంతో గుంతల్లో మట్టి పోయించి వాగుకు పైప్ లైన్ వేయించి ఆ దారిని మొరంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తన సొంత డబ్బులతో లక్ష రూపాయలు పెట్టి రోడ్డు పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తోల్కట్ట నుంచి మల్కాపూర్ గ్రామానికి గత తాతలు ముత్తాతల నుంచి నక్షబాట ఉందని ఈ రోడ్డు మాధ్యమార్గంలో వాగు ఉండడం మూలాన ప్రజలు వెళ్లలేక రోడ్డు గుంతలు పడి ఇబ్బందులకు అవసరపడుతుండడంతో బాటకు పైపులైను వేసి రోడ్డుపై మొరం పోయించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామాలకు రహదారితో పాటు రైతులకు ఈ బాట ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. స్వచ్ఛందంగా రోడ్డు నిర్మాణ పనులు వేస్తున్నానని పేర్కొన్నారు. దీనికి గ్రామస్తులు అందరి కృషితో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మేష్ అన్వర్ పటేల్, గ్రామస్తులు ఎండి.నయం, మల్లయ్య, వెంకటయ్య, మల్లయ్య, అబ్దుల్ జబ్బార్, క్యాసారం మల్లేష్, వడ్ల వెంకట్ చారి, చెన్నయ్య యాదయ్య, కుమార్, గ్రామస్తులు పాల్గొన్నరు.



## నార్సింగి భూ మోసం కేసులో ముగ్గురు అరెస్ట్

**రాజేంద్రనగర్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధి లో జరిగిన భూసంబంధిత మోసం కేసులో పోలీసులు ముగ్గురు నింది తులను అరెస్ట్ చేశారు. నార్సింగ్ ఏసీపి రమణ గౌడ్ ప్రకారం ఫిర్యాదు దారుడు ఎ. శ్రీకాంత్, అతని భాగస్వాములు "ధరణి ఇన్ఫ్రా" పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తూ పుప్పాలగూడ గ్రామంలోని 200 గజాల ప్లాట్ కొనుగోలు చేశారు. అయితే నిందితులు చనిపోయిన వ్యక్తి సూర్యప్రకాశ్ పేరుతో నకిలీ ఆధార్, పాన్ కార్డులు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించి రూ. 1.21 కోట్ల మోసం చేసినట్లు దర్యాప్తులో తేలింది. బాలాపూర్ కు చెందిన ఏదులాపురం శంకర్ రెడ్డి , పులివెందులకు చెందిన సాముల కిరణ్ కుమార్, చప్పిడి జగదీష్ రెడ్డి లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మిగితా నిందుతుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. భూములు కొనుగోలు చేసే ముందు అన్ని పత్రాలు, భూయాజమాన్య వివరాలు సరిచూసుకో వాలని నార్సింగి ఏసీపీ సూచించారు.

## మండల కాంగ్రెస్ నాయకుల ఘన స్వాగతం

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మర్పల్లి అక్టోబర్ 23 (జనంసాక్షి):** నార్త్ అమెరికా ఖండంలోని బార్బడోస్ దేశంలో జరిగిన 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (CPA) కాన్ఫరెన్స్‌లో పాల్గొని అనంతరం స్టడీ టూర్లో భాగంగా ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ దేశాలలో పర్యటించిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హైదరా బాద్ చేరుకున్నారు. గురువారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమా నాశ్రయం ద్వారా హైదరాబాద్ చేరుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గూడెం రాములు యాదవ్, మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, రాచన్న, వెంకట్, ఉన్నారు.

## బిక్షాటన చేసి బోరు మోటార్ రిపేర్ చేయించిన గ్రామస్తులు

- ప్రజల దాహార్తిని తీర్చిన యువ నాయకులు గిరిజన ఐక్యవేదిక కోఆర్డినేటర్ కొర్ర కృష్ణ నాయక్

**తలకొండపల్లి అక్టోబర్ 23 (జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని హర్యనాయక్ తాండ గ్రామపంచాయతీలోని ఒకటో వార్డులో బోరు మోటర్ కాలిపోయింది.రిపేరు చేయించమని గ్రామ పంచాయతీ కార్యదర్శిని గత నెల రోజులుగా గ్రామస్తులు విన్నవించిన,రిపేర్ చేయకపోవడంతో పాటు పంచాయతీలో నిధులు లేవని ఆయన చెప్పారు.దీంతో గ్రామస్తులు కొర్ర కృష్ణ నాయక్ దృష్టికి తీసుకువెళ్లారు.స్పందించి గ్రామస్తులతో కలిసి బోరు మోటర్ రిపేరు కొరకు బిక్షాటన చేశారు.బిక్షాటన చేస్తే రూ,1000 వచ్చినాయి.మోటర్ రిపేరుకు ఇంకా రూ,4000.లను కొర్ర కృష్ణ నాయక్ తన సొంత నిధులు ఇచ్చి మోటర్ రిపేరు చేయించి,ప్రజల దాహార్తిని తీర్చి సమస్యను పరిష్కరించారు.మంచినీటి సమస్య కొరతను పరిష్కరించిన కొర్ర కృష్ణ నాయక్,ను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఈ.సురేష్, కే. శంకర్,శ్రీను,ఈ.వెంకటేష్,రవి,భాస్కర్,శంకర్,శ్రీను,వినోద్,పాల్గొన్నారు.



# నూతన ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్యలి

**మొయినాబాద్ అక్టోబర్ 23 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మొయినాబాద్, చిలుకూరు, హిమాయత్ నగర్ గ్రామాలలో గురువారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించి భూమి పూజ చేసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో నిరుపేదల కోసం అందరికీ సొంతింటిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేసిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని ఆయన తెలిపారు. మొదటి విడతలో చిలుకూరు గ్రామంలో 32 ఇందిరమ్మ ఇండ్ల మంజూరయ్యాయని అందులో 30 ఇండ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఇప్పుడు 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని వాటికి ముగ్గు పోసి శంకుస్థాపన చేయడం జరిగిందని త్వరలో వాటిని కూడా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రాని ప్రతి ఒక పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్నిదని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే సంకల్పంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్,టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, జిల్లా మహిళా



ఉపాధ్యక్షురాలు ముత్యాల పుష్పమ్మ, ఫిషర్మెన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్, పల్లగొల్ల అశోక్ యాదవ్, ఎలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజు గౌడ్, యాదయ్య, కుమ్మరి శంకర్, సదానందం గౌడ్, బైకని మల్లేష్ యాదవ్, యాదగిరి చారి, సామ జగన్ రెడ్డి మాడి దయాకర్ రెడ్డి సంతోష్ పాల్ రెడ్డి రాజా రవీందర్ ముదిరాజ్, షాబాద్ విక్రమ్, మున్సిపల్ అధికారులు సంధ్యారాణి, లబ్ధిదారులు గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందుల్లో కుటుంబానికి జ్యోతి యూత్ అండ



**యాచారం, అక్టోబర్23 (జనంసాక్షి):** యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకం కృష్ణ (అంబ్రోస్) ఆధ్వర్యంలో భర్తను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బి.రజితకు క్వింటాల్ బియ్యం ,వృద్ధాప్యంతో బాధపడుతున్న పగిళ్ల లక్ష్మమ్మకు 50కేజీ ల బియ్యాన్ని యూత్ కమిటీ సభ్యులతో కలిసి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూకం కృష్ణ (అంబ్రోస్) మాట్లాడుతూ.. చిన్నతనంలోనే భర్తను కోల్పోయిన రజిత కుటుంబానికి , పగిళ్ల లక్ష్మమ్మకు జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ తరఫున ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పేదలకు సహాయం అందించడంలో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ముందు వరుసలో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయకంటి విజయకుమార్, యూత్ సభ్యులు నూకం మహేందర్, గుండెమోని రాఘువేందర్, గుండెమోని శివ, మేకం అశోక్ ,ముక్తాల శివ పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనాల కోసం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
### డిసిసిబి డైరెక్టర్ పట్లోళ్ల అంకిరెడ్డి




**మోమిన్ పేట అక్టోబర్ 23 (జనంసాక్షి) :** రైతుల ప్రయోజనాల కోసమే వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుపుతున్నామని మేక వనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ పట్లోళ్ల అంజిరెడ్డి పేర్కొన్నారు గురువారం మోమిన్ పేట మండల పరిధిలోని మేక వనంపల్లి సహకార సంఘంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతుల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి వాటిని పకడ్బందీగా అమలుపరుస్తున్న సహకార సంఘ సిబ్బందికి పాలకవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు రైతులు తాము పండించిన పంటలను గళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తీసుకువచ్చి లబ్ధి పొందాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ టేకులపల్లి రాజు బోయిని శేఖర్ సోమిరెడ్డి సుదర్శన్ రెడ్డి సహకార సంఘం సీఈవో ఎండి జహంగీర్ బాలకృష్ణయ్య అసిస్టెంట్ యాదయ్య కృష్ణ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు స్నేహితులు మృతి

**చేవెళ్ల, అక్టోబర్ 23 (జనంసాక్షి):** హైదరాబాద్–బీజాపూర్ రహదారి పై గుర్తుతెలియని వాహనం స్కూటిని ఢీ కొట్టడంతో ఇద్దరు స్నేహితులు అక్కడిక్కడే మృతి చెందారు. గురువారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ స్టేజ్ వద్ద ఘటన చోటుచేసుకుంది. ఎస్సై శిరీష తెలిపిన వివరాల ప్రకారం...వికారాబాద్ జిల్లా యాలాల మండలం పగిడాల గ్రామానికి చెందిన వడ్ల రవి(27), సల్మాన్ (26) ఇద్దరు చిన్నప్పటి నుంచి స్నేహితులు. ఇద్దరు నగరంలోని మణికొండ శివపురి కాలనీలో పగిడాల గ్రామానికి చెందిన స్నేహితులతో కలిసి అద్దె ఇంటిలో ఉంటున్నారు. సల్మాన్ పదవ తరగతి చదివి మధ్యలోనే అపివేసి నగరంలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. రవి పెద్దమ్మ ఆరోగ్యం బాగులేకపోవడంతో పరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసి ఆమెను పరామర్శించేందుకు స్నేహితునితో కలిసి బుధవారం స్కూటి పై వెళ్లారు. రాత్రి వరకు అక్కడే ఉండటంతో ఉదయం వెళ్లమని బంధువులు చెప్పారు. ఇద్దరు బంధువులకు చెప్పకుండ రాత్రి 12 తర్వాత నగరానికి బయలు దేరారు. మల్కాపూర్ స్టేజ్ సమీపంలోకి రాగానే గుర్తుతెలియని వాహనం వారు ప్రయాణిస్తున్న స్కూటిని ఢీ కొట్టడంతో ఇద్దరు రోడ్డుపై పడటంతో తలకు బలమైన గాయాలై రక్త స్రావంతో వడ్ల రవి, సల్మాన్ అక్కడికక్కడే మృతి చెందారు. అదే సమయంలో నగరానికి పూలను తరలిస్తున్న రైతులు చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ భూపాల్ శ్రీధర్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలంకు చెరుకొని పంచనామా నిర్వహించి మృత దేహాలను చేవెళ్ల ప్రభుత్వా





సుపత్రికి తరలించారు. వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారి ఫిర్యాదు మేరకు కేసు పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**హైదరాబాద్ లో ఉద్యోగం కోసం :** రవి తల్లిదండ్రులు చిన్నప్పుడే మృతి చెందడంతో చిన్నమ్మ వద్దనే ఉండి డిగ్రీ వరకు చదువుకొని నగరంలోని ఓ ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేస్తుండేవాడు. ఆరోగ్యం బాగులేకపోవడంతో రెండు నెలల నుంచి ఉద్యోగానికి వెళ్లలేదు. గురువారం ఉదయం 8 గంటలకు తప్పని సరిగ్గా ఉద్యోగానికి హాజరు కావాలని ఉద్దేశంతో తప్పని పరిస్థితిలో బంధువులు చెప్పిన వినకుండా వారికి చెప్పకుండ రాత్రి సమయంలో బయలు దేరి స్నేహితుడితో పాటు అతడు మృతి చెందాడు.

# ఆన్‌లైన్ మోసాల నుండి రక్షణ కోసం అప్రమత్తత అవసరం

### కొడంగల్ ఎస్సై సత్యనారాయణ

**కోడంగల్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** ప్రజలు ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని కొడంగల్ పోలీస్ స్టేషన్ ఎస్సై సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అవగాహన అత్యంత ముఖ్యమని ఆయన హెచ్చరించారు. వాట్సాప్, మెసేజ్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైల్స్, అజ్ఞాత వ్యక్తుల నుండి వచ్చే అప్డేట్, గూగుల్ పే, ఫోన్ పే లేదా బ్యాంక్ సంబంధిత లింకులు తెరవడం వల్ల చాలా మంది ఆర్థికంగా నష్టపోతున్నారని ఎస్సై తెలిపారు. కొన్ని సందర్భాల్లో బ్యాంకు అధికారులుగా, లేదా ప్రభుత్వ ప్రతినిధులుగా నటిస్తూ నేరగాళ్లు ప్రజల విశ్వాసాన్ని వంచించి బ్యాంక్ ఖాతాల్లో నుండి డబ్బులు దోచుకుంటున్నారని ఆయన అన్నారు. ఎవరైనా ఓటీపీ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు లేదా యూపీఐ పాస్‌వర్డ్ అడిగినా, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వొద్దని సూచించారు. “మీ ఫోన్‌లోకి వచ్చే అనుమానాస్పద లింకులు, ఫైల్స్‌ను క్లిక్ చేయకండి. తెలియని వ్యక్తులు పంపిన ఏ ఫైల్నీ ఇన్‌స్టాల్ చేయొద్దు. సైబర్ నేరగాళ్లు నమ్మదగిన లాగిన్ పేజీలను తయారు చేసి మోసం చేస్తున్నారు. ఈ మోసాలకు గురి కాకుండా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత” అని ఎస్సై సత్యనారాయణ స్పష్టం చేశారు. ఇటీవల కోడంగల్ పరిధిలో కూడా కొన్ని ఆన్‌లైన్ మోసాల కేసులు నమోదయ్యాయని, వాటిపై విచారణ కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు ఈ విషయంలో చైతన్యంగా ఉండి ఎటువంటి ఆర్థిక లావాదేవీలు చేయడానికి ముందుగా రెండు సార్లు ఆలోచించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చుని వివరించారు.సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతా జాగ్రత్తలు పాటిస్తేనే ఈ నేరాలను నియంత్రించగలుగుతాం.



పోలీసులు మాత్రమే కాదు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరం” అని ఎస్సై స త్యనారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వం, బ్యాంకులు, గూగుల్ పే, ఫోన్ పే వంటి సంస్థలు ఎప్పటికీ ఓటీపీలు లేదా వ్యక్తిగత వివరాలు అడగవు. ఎవరో అడిగితే అది మోసమేనని గుర్తించండి. సమయానికి పోలీసులను సంప్రది ంచడం ద్వారా మీ డబ్బును రక్షించుకోవచ్చు.

ప్రజల ఆర్థిక భద్రత కోసం పోలీసులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడతారని, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఎక్కువగా జాగ్రత్తగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ట్రాక్టర్ ద్విచక్ర వాహనండి ఇద్దరు పిల్లలు మృతి



**యాచారం, అక్టోబర్ 23 (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని తమ్మ లోని కూడా గేటు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ట్రాక్టర్ బైక్ ఢీకొని ఇద్దరు పిల్లలు అక్కడికక్కడే మృతి చెందారు. యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు ముద్విన్ గ్రామానికి చెందిన తల్జాటి స్వామి (38) యూనికాన్ ద్విచక్ర వాహనం పై తన కుమారులు అభిరామ్, (08), సాత్విక్ రామ్ (05) హర్దిక్ రామ్ (08)లతో కలసి యాచారం నుంచి మాల్ వైపు వెళుతుండగా మార్గం మధ్యలో అమ్మలోని కూడా గేటు వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో మాల్ వైపు వెళున్న ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా అతివేగంగా నడుపుకుంటూ వచ్చి ద్విచక్ర వాహనం వెనుక భాగం నుంచి ఢీకొట్టాడు. దీంతో అభిరామ్ ఆర్థిక రామ్ లకు బలమైన గాయాలవ్వడంతో అక్కడికక్కడే మృతి చెం దారు. తల్జాటి స్వామి, సాత్విక్ రాములకు బలమైన గాయాలు ఇవ్వడంతో చికి త్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. మృతి చెందిన వారిని శవ పంచనామా నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చినట్లు చెప్పారు. గాయపడిన తల్జాటి స్వామి సోదరుడు హరిబాబు ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు.

# గగన్ పహాడ్ రోడ్లు గోతులమయంగా

- ప్రజల కష్టాలు తారా స్థాయికి
- ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌పై తీవ్ర విమర్శలు
- "వెళ్లే సమయం వచ్చింది" అంటున్న ప్రజలు



**రాజేంద్రనగర్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలు గత ఎన్నో సంవత్సరాలుగా రోడ్లు, డ్రైనేజ్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మైలార్ దేవ్ పల్లి డివిజన్ రెండవ భాగం అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గగన్ పహాడ్ ప్రాంతంలో 2007 నుండి ఇప్పటివరకు కొత్త రోడ్లు వేయలేదని, పాత రోడ్లపై ప్యాచ్ వర్క్ కూడా జరగలేదని ప్రజలు పేర్కొన్నారు. ప్రతి ఎన్నికల సమయంలో అభివృద్ధి వాగ్దానాలు చేస్తూ, పనులు మాత్రం జరగకపోవడం వల్ల స్థానికులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఇప్పటికే నాలుగు సార్లు విజయం సాధించినప్పటికీ, ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారంపై ఎటువంటి శ్రద్ధ చూపలేదని ఆరోపించారు. ఆయన కేవలం తన సన్నిహితులు, వ్యాపార వర్గాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని, పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలు పూర్తిగా పట్టించుకోవడం లేదని, గగనపహాడ్ ఇండస్ట్రియల్ రూట్లకు కొత్త రోడ్లు వేస్తూ, గ్రామ రహదారులు మాత్రం గోతులు, మురుగు నీటితో నిండి పోయి దుస్థితికి గురవుతున్నాయని పేర్కొన్నారు. వర్షాకాలంలో ఈ రహదారులపై ప్రయాణం కష్టసాధ్యమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజలు ఇక మోసపోవడం లేదు. నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యే ప్రజల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి విలువైన పనీ చేయలేదని ఈ సారి ఎమ్మెల్యేకు ఓటు ద్వారా తగిన గుణ పాఠం చెబుతారని, ఆయన కాలం అయిపోయిందని, ప్రజలు ధ్వజమెత్తుతున్నారని, పదే పదే వాగ్దానాలు చేసి ఒక పని కూడా చేయని నాయకున్ని ప్రజలు నమ్మబోరని ఆయన స్పష్టం చేశారు.

## మేనత్త పేరిట భూముల్లో
# హక్కుదారులుగా చేర్చాలని డిమాండ్

### ఆర్డిఓ అనంతరెడ్డికి రైతుల వినతి



**యాచారం, అక్టోబర్ 23 (జనంసాక్షి):** మేనత్త పేరున ఉన్న భూములపై తమను హక్కుదారు లుగా చేయాలని పలువురు రైతులు ఆర్డీవో అనంత రెడ్డికి విన్నవించారు. మండల పరిధిలో ని మొండిగౌరెల్లికి చెందిన మొగిలి పెంటారెడ్డి, మొగిలి జంగారెడ్డి, మొగిలి రామ్ రెడ్డి, మొగిలి మహిపాల్ రెడ్డి, మొగిలి వెంకట్రెడ్డి అనే రైతులు ఆర్డిఓకు వినతి అందజేశారు. తమక మేనత్త వారాల చంద్రమ్మ పేరుపై సర్వే నెం.127/31 లో 3-03 గుంటల భూమి ఉందని వినతిలో తెలిపారు. రికార్డుల ప్రకారం 2017 వరకు తమ మేనత్త పేరున ఈ భూమి ఉందని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. కాగా 5 మంది రైతులకు తెలియకుండానే ఈ విస్తీర్ణంలో మొగిలి సురేం దర్రెడ్డి అనే వ్యక్తి ఒక్కడే పట్టా చేసుకున్నారని ఆర్డిఓకు విన్నవించారు. సదరు భూమిలో పైన పేర్కొన్న ఐదు మంది రైతులు హక్కుదారులని ఈ మేరకు రికార్డులను పరిశీలించి భూమిపై ఐదుగు రికి హక్కు కల్పించాలని ఆర్డీవోను కోరారు.

## కామ్రేడ్ మహబూబ్ పాషా,
# నరహరి 36వ వర్ధంతి జయప్రదం

- సీపీఎం యాచారం మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ



**యాచారం, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** యాచారం మండల కేంద్రంలో ఉన్న సిపిఎం ఆఫీస్ లో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఆల్లంపల్లి జంగయ్య అధ్యక్షతను యాచారం మండలం కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ మాట్లాడుతూ.... ఫార్మాసిటీ నిషేధిత గ్రామాలలో జాబితాలో ఉన్న పేర్లను తొలగించి ఆన్లైన్లో ఎక్కించి రైతులకు అన్ని రకాల భీమ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈనెల 26న ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ చౌరస్తాలో కామ్రేడ్ మహబూబ్ బాషా, నరహరి 36వ వర్ధంతి బహిరంగ సభకు ముఖ్యఅతిథి కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని పార్టీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, ఆల్లంపల్లి జంగయ్య, చందు నాయక్, దతుక పెద్దయ్య, కావాలి జగన్, ముచర్ల లాజర్, కంబాలపల్లి విప్లవ్ కుమార్, పాల్గొనారు.

# మహిళ గురుకుల కళాశాలలో అప్రమత్తత

### మనందరి బాధ్యతపై అవగాహన



**శామీర్‌పేట్ (జనంసాక్షి):** శామీర్‌పేట్‌లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం రోజు విజిలెన్స్ అవగాహనా వారోత్సవం సందర్భంగా విజిలెన్స్ - మనందరి బాధ్యత అనే అంశంపై ఎలోక్యూషన్ పోటీ ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ విభాగాధిపతి ఉదయ్ కుమార్ రౌత్ ప్రధాన అతిథిగా విచ్చేసి, విద్యార్థు లకు విజిలెన్స్ ప్రాముఖ్యత గురించి చక్కగా వివరణ ఇచ్చారు. సత్యనారాయణ అతిథి గా పాల్గొని విద్యార్థుల్లో నైతిక విలువలు, నిజాయితీ, మరియు బాధ్యత గల పౌరులుగా ఎదగాల్సిన అవసరాన్ని హైలైట్ అవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన , అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత , సాంస్కృతిక విభాగ సభ్యురాలు అమ్తుల్, ఇతర అధ్యాపకురాళ్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా నిర్వహించారు. ఎలో క్యూషన్ పోటీలో విజేతలకు సర్టిఫికెట్లు, బహు మతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ.. విజిలెన్స్ అనేది కేవలం ప్రభుత్వ విధానమే కాకుండా, ప్రతి పౌరుడి బాధ్యతగా తీసుకోవాలి. అవినీతి రహిత సమాజ నిర్మాణం అందరి సహకారంతోనే సాధ్యం అని తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజిలెన్స్ విలువలను అవగాహన చేసుకున్నారు.

# చర్లపల్లి డివిజన్లో అక్రమ నిర్మాణాల జోరు

- అనుమతి ఒకలా... నిర్మాణం మరోలా
- సర్కిల్ ఆదాయం నీల్... అధికారుల జేబులు ఫుల్



**కాప్రా,అక్టోబర్ 23 (జనంసాక్షి):** చర్లపల్లి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరును అడ్డుకునే నాధుడే కరువయ్యాడు. అనుమతులు ఒకల నిర్మాణాలు మరోలా చేపడుతూ కనీసం కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడడం లేదు. ఒక చర్ల పల్లి డివిజన్ లో చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రధాన రహదారి ఎదురుగా నిర్మాణం కమర్షియల్ షెటర్స్ విత్‌ౌట్ సెట్ బాక్స్ లేకుండా నిర్మా ణం, బి.యన్.రెడ్డి నగర్ లో స్టిల్ ప్లేస్ టు పాత ఇంటి పై అదన ఫ్లోర్ పెంట్ హౌస్ అక్రమ నిర్మాణం తోపాటు చర్ల పల్లి డివిజన్లో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. అనుమతు లు ఒకలా నిర్మాణాలు మరోలా నిర్మాణాలు చేపడుతుంటే కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిని ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న వాటిని అడ్డుకోవాల్సిన అధికారులు అందిన కాడికి దండుకొని వదిలేస్తున్నారని విమర్శలు వినిపిస్తు న్నాయి. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు నిర్మాణాలు పూర్తయిన తర్వాత పేరుకే నోటీసులు జారీ చేస్తూ సీజ్ చేస్తున్నామని చెబుతున్నారు. దీంతో ప్రభుత్వానికి రావలసిన లక్షల్లో ఆదాయము అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తుంది. కాప్రా సర్కిల్ లో అధికారులు ప్రజాప్రతినిధుల అండదండలతో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. చర్లపల్లి డివిజన్లో ఇటీవల నిర్మిం చిన రైల్వే స్టేషన్ అప్రోచ్ రోడ్డు కోసం అధికారులు గుర్తించిన మహా లక్ష్మీ నగర్ కాలనీలో రోడ్లను సైతం కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. రోడ్లను విస్తరించాలని ఓవైపు ప్రభుత్వ అధికారులు చెబుతున్న ఉన్న రోడ్లపై అక్రమ నిర్మాణాలు చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరి స్తున్నారని స్థానికు లు వాపోతున్నారు. అధికారుల కలిసున్నాల్లో కొనసా గుతున్న అక్ర మ నిర్మాణాలకు పేరుకు నోటీసులు ఇస్తూ వారి నుంచి లక్షల రూ పాయలు దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చర్లపల్లి డివిజన్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో బి.ఎన్.రెడ్డి నగర్ లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని లేనిచో కాలనీవాసులందరూ పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు కళ్ళు తెరిచి రైల్వే స్టేషన్ రోడ్ కబ్జా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రెడ్డన్నకు దీపావళి శుభాకాంక్షలు
### తెలిపిన కొండపల్లి రాములు



**మహేశ్వర, అక్టోబర్ 23 (జనంసాక్షి):** మాజీ పోలీసు ఉన్నతాధికారి రెడ్డన్నకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కొండపల్లి రాములు గురువారం దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కొండపల్లి రాములు మాట్లాడుతూ...రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పోరాటాల ద్వారా పరిష్కరిస్తామన్నారు.